క్లుప్తంగా

ప్రాథమిక సహకార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



నందిపేట్: మండల కేంద్రంలో వ్యవసాయ సహకార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం నందిపేట్ మండల రైతులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, వీడీసీ సభ్యులు ఎర్రం మురళి, మచ్చర్ల చిన్నసాయిలు, సాంబారు నారాయణ, రైతులు పాల్గొన్నారు.

బీజేపీ మాజీ ఎంపీ దిష్టిబొమ్మ దహనం



పెర్కిట్/ బాల్కొండ: ఆలూర్, బాల్కొండ మండల కేంద్రాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ సీనియర్ నేత రమేష్ బిదూరి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమాల్లో ఆలూర్‌లో వినయ్‌రెడ్డి, ముక్కెర విజయ్, ఏఎంసీ చైర్మన్ సాయి బాబా గౌడ్, మల్లా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఉదయ్, మురళి, అజ్జు, రాజు, నదీమ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. బాల్కొండలో వెంకటేశ్‌గౌడ్, నాయకులు సంజీవ్, ప్రవీణ్, అర్వింద్, చాట్ల నరేశ్, యూనిస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మెండోరాలో కొత్తింటి ముత్యంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డుల వితరణ

వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ ఉన్నత పాఠశాలలో 180 మంది విద్యార్థులకు గుర్తింపు కార్డులను గ్రామానికి చెందిన చార్టెడ్ అకౌంటెంట్ జెట్టి మల్లేశ్ వితరణ చేసినట్లు హెచ్‌ఎం శివాజీ బుధవారం తెలిపారు. మల్లేశ్‌కు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

నికాల్‌పూర్ కొత్త వీడీసీ ఏర్పాటు



డొంకేశ్వర్: మండలంలోని నికాల్‌పూర్ గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. వీడీసీ అధ్యక్షుడిగా రావుల సుభాష్, కోశాధికారిగా భీమ్‌నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాత వీడీసీ సభ్యులు నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని నూతన వీడీసీ సభ్యులు పేర్కొన్నారు.

కబ్జా స్థలం పరిశీలన

రుద్రూర్: కోటగిరి శివారులో కబ్జాకు గురైన నిజాంసాగర్ కాలువ బౌండ్రీ స్థలాన్ని బుధవారం ఇరిగేషన్ డీఈ భూమన్న పరిశీలించారు. ఇటీవల సీపీఐ నాయకులు కబ్జాకు గురైన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు సాగర్ కాలువపై పర్యటించి కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించారు. త్వరలో సర్వే చేసి కబ్జాదారులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. డీఈ వెంట తహసీల్దార్ గంగాధర్, ఇరిగేషన్ ఏఈ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

మగువ పుస్తకావిష్కరణ

బాల్కొండ: ముప్కాల్ పీఎస్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సురేశ్ రచించిన మగువ పుస్తకాన్ని బుధవారం మండల కేంద్రంలో ఎస్సై రజనీకాంత్ ఆవిష్కరించారు. పోలీస్ ఉద్యోగం చేస్తూనే రచయితగా సురేశ్ చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం ఆయనను స్థానిక వీడీసీ, లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

రుద్రూర్: మండలంలోని రాణంపల్లిలో ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ తారాబాయి, ఎంపీడీవో సురేశ్‌బాబు బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వారి వెంట హెడ్‌మాస్టర్ సీలిమ, ఉపాధ్యాయులు ఉన్నారు.

జాన్కంపేట్‌లో..

వేల్పూర్: మండలంలోని జాన్కంపేట్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీవో సాయిలు బుధవారం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట హెచ్‌ఎం, ఇన్‌చార్జి కార్యదర్శి భరత్ ఉన్నారు.

నిజాం షుగర్స్‌ను పునరుద్ధరించి ఆదుకోవాలి

బోధన్: నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్‌ను పునరుద్ధరించాలని కోరుతూ హైదరాబాద్‌లో నిజాం షుగర్స్ కోర్ కమిటీ అధికారి రమేశ్‌బాబును బుధవారం బోధన్, ముత్యంపేట, ముంబోజిపల్లి ఫ్యాక్టరీల కార్మిక సంఘాల ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందించారు. నాయకులు ఉపేందర్, సిద్ధిరాములు, శంభుప్రసాద్, జాకబ్, కిషన్, రాజయ్య, ముత్తయ్య, కళ్యాణ్, నరహరి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానకు సుస్తీ

- ఆర్మూర్‌లో వైద్యుడు లేక ప్రైవేటు ఆస్పత్రులకు తరలుతున్న రోగులు
- పట్టించుకోని అధికారులు



ఆర్మూర్ బస్తీ దవాఖానలో ఏఎన్‌ఎంలు



నిరుపయోగంగా ఉన్న బస్తీ దవాఖాన

ఆర్మూర్‌టౌన్: పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసింది. కానీ దవాఖానలో వైద్యుల నియామకం చేపట్టక పోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్మూర్ పట్టణంలోని 13వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 13 లక్షలతో నిర్మించిన బస్తీ దవాఖానను అధికారులు 2024నవంబర్14న ప్రారంభించారు. కానీ నాటి నుంచి వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, సిబ్బందిని కేటాయించక పోవడంతో వైద్య సేవలు అందడం లేదు. ఈ బస్తీ దవాఖాన 11, 12, 13, 34వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. కానీ స్థానికులకు ఏదైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వైద్య సేవలు అందడం లేదు. దీంతో వారు ఏరియా ఆస్పత్రి లేదా ప్రైవేట్ ఆస్పత్రులకు తరలుతున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ బస్తీ దవాఖానలో బుధవారం రోజు చిన్నారులకు వ్యాక్సిన్, గురువారం రోజు స్థానిలకు బీపీ, షుగర్ మందులు ఇవ్వడానికి మాత్రమే ఉపయోగపడుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ బస్తీ దవాఖానకు వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, సిబ్బందిని నియమించి స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వైద్యులను నియమించాలి



బస్తీ దవాఖాన ఏర్పాటు చేశారు కానీ వైద్యులను నియమించలేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. ఏదైన ఆరోగ్య సమస్య వస్తే ఏరియా ఆస్పత్రికి వెళ్తున్నాం. అధికారులు స్పందించి వైద్యులను నియమిస్తే స్థానిక ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

– రాంబాయి, 13వ వార్డు స్థానికురాలు

ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్తున్నాం



అనారోగ్యానికి గురైతే బస్తీ దవాఖానలో వైద్యులు లేక ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్తున్నాం. ప్రైవేట్ వైద్యులు రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. దీంతో ఏరియా ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తోంది. అధికారులు స్పందించి బస్తీదవాఖానను అందుబాటులోకి తేవాలి.

– లింగన్న, స్థానికుడు

భీంగల్ సర్కిల్‌లో ఇద్దరు ఎస్సైలపై విచారణ!

ఖలీల్‌వాడి: భీంగల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు ఎస్సైలపై ఇసుక, పోలీస్‌స్టేషన్లలోనే సెటిల్‌మెంట్ల వ్యవహారంపై ఇన్‌చార్జి సీపీ సింధుశర్మ ఆదేశాల మేరకు విచారణ చేపట్టినట్లు తెలిసింది. సర్కిల్‌లోని ఓ ఎస్సై బంధువు పోలీసు అధికారిగా పని చేయడంతో అప్పటి సీపీ కల్మేశ్వర్ ద్వారా భీంగల్ సర్కిల్‌లోని ఓ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. గతంలో ఎస్సై పనిచేసిన చోట ఇసుక వ్యాపారులతో కుమ్మక్కైనట్లు నిఘా వర్గాలు డీజీపీకి రిపోర్టు అందించింది. ఆ జాబితాలో సదరు ఎస్సై పేరు ఉంది. కానీ ఎస్సై బంధువు హైదరాబాద్‌లో ఓ పోలీసు అధికారిగా ఉండటంతో సదరు ఎస్సైపై ఆరోపణలు వచ్చినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కానీ సదరు ఎస్సైపై ఇన్‌చార్జి సీపీ సింధుశర్మ సీరియస్ అయినట్లు సమాచారం. అంతేకాకుండా ఈ సర్కిల్‌లో ఉన్న మరో ఎస్సై కప్పలవాగులో ఇసుకను వ్యాపారులతో మిలాఖత్ అయినట్లు విచారణ అధికారులు గుర్తించినట్లు తెలిసింది. అంతేకాకుండా స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారు ఎస్సై ప్యాకేజీ మాట్లాడుకున్న తర్వాతనే ఫిర్యాదుపై స్పందిస్తారనే ప్రచారం ఉంది. దీంతో ఇక్కడ పోలీస్‌స్టేషన్‌లో సామాన్య ప్రజలు ఫిర్యాదు చేసేందుకు వచ్చేందుకు జంకుతున్నారని సమాచారం. గతంలో సదరు ఎస్సై పని చేసే చోట పేకాట కేంద్రాల నుంచి నెలవారీ మామూళ్లు తీసుకున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. ఈక్రమంలో భీంగల్ సర్కిల్‌లో పని చేసే ఇద్దరు ఎస్సైలపై నిఘా వర్గాలు ఇప్పటికే విచారణ చేపట్టాయని తెలుస్తోంది. ఇసుక రీచ్‌లతో పాటు పోలీస్‌స్టేషన్‌కు వచ్చేవారితో ఎస్సైల తీరుపై వివరాలను సేకరించి, నివేదికను పోలీసు ఉన్నతాధికారులకు అందించినట్లు తెలుస్తోంది.

మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

కమ్మర్‌పల్లి/ బోధన్‌టౌన్/ రుద్రూర్/ వేల్పూర్: సోషల్ మీడియాలో వచ్చే యాడ్స్, లింక్‌లు, ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కమ్మర్‌పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో సైబర్ సురక్షిత, జాతీయ భద్రత అనే అంశంపై హైస్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. బోధన్ పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై పట్టణ సీఐ వెంకటనారాయణ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రుద్రూర్ మండల కేంద్రంలోని ప్రయాణికులకు, స్థానికులకు సైబర్ క్రైంపై ఎస్సై సాయన్న అవగాహన కల్పించారు. డిజిటల్ మోసాలపై వేల్పూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేల్పూర్ ఎస్సై సంజీవ్ అన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ఎడపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎడపల్లి ఎస్సై వంశీధర్ రెడ్డి ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సొసైటీని నాలుగు సంఘాలుగా విభజించాలి



మాక్లూర్: మాక్లూర్ వ్యవసాయ పరపతి సంఘాన్ని నాలుగు సంఘాలుగా విభజించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ బుధవారం సొసైటీ డైరెక్టర్లు చైర్మన్ బూరోల్ల అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. జిల్లాలోనే అతిపెద్ద సొసైటీగా ఉన్న మాక్లూర్ సొసైటీని నాలుగు సంఘాలుగా విభజిస్తే రైతులకు అనుకూలంగా ఉంటుందని డైరెక్టర్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. సొసైటీ మాజీ చైర్మన్ బి దయాకర్‌రావు, వైస్ చైర్మన్ గుండారం శేఖర్, డైరెక్టర్లు కాశీనాథ్‌రావు, పులింటి గంగారాం, జిట్ట గంగాధర్, మచ్చర్ల రమేశ్, చిన్నయ్య, ప్రసాద్ రావు, అజ్జునాయక్ ఉన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో ఉద్యోగులే కీలకం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకమని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. నగరంలో శ్రావ్య గార్డెన్‌లో టీఎన్జీవోస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ, స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఉద్యోగ సంఘ నాయకులు లేవనెత్తిన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. టీఎన్జీవోస్ కల్యాణ మండపం కోసం రూరల్ పరిధిలో ఒక ఎకరం భూమిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేనీ, జిల్లా అధ్యక్షుడు సుమన్, నేటికుంట శేఖర్, కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, శ్రీనివాసరావు, గైని గంగారాం, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్, చిట్టి నారాయణ రెడ్డి, పెద్దోళ్ల నాగరాజు, దినేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఆర్మూర్‌టౌన్: బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని నిరసిస్తూ ఆర్మూర్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. కార్యక్రమంలో జీవీ నర్సింహారెడ్డి, ద్యాగ ఉదయ్, కలిగోట గంగాధర్, జెస్సు అనిల్, పాల్కం వేణు, పులియుగేందర్, దొండి ప్రకాశ్, కలిగోట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై మాట మార్చిన కాంగ్రెస్



డొంకేశ్వర్: ఎన్నికల సమయంలో రైతు భరోసా కింద ఏడాదికి రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి రైతులను మోసం చేసిందని డొంకేశ్వర్ మండల బీజేపీ సీనియర్ నాయకుడు సుంచునూరి గంగాధర్ మండిపడ్డారు. రైతుల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత రైతు భరోసా డబ్బులు రూ.12వేలు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం సరికాదని బుధవారం పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ.15వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

రుద్రూర్: బీసీ డిక్లరేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీజేజీ ఓబీసీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రుద్రూర్ మండల కేంద్రంలో ఓబీసీ మోర్చా అధ్యక్షుడు సతీశ్‌పవర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ తారాబాయికి వినతిపత్రం అందజేశారు. సుధాకర్‌గౌడ్, హరికృష్ణ, ఎముల గజేందర్, రామరాజు, తోట శంకర్, శివప్రసాద్, వినోద్ కుమార్, కేవీడీ సాయిలు, ప్రశాంత్‌గౌడ్, రాజేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన ప్రభుత్వం



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

నందిపేట్: అమలు కాని హామీలు ఇచ్చి రైతులను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని జెడ్పీ మాజీ చైర్మన్ దాదాన్న గారి విఠల్ రావు ఆరోపించారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం కింద రూ. 15 వేలు ఇస్తామని రూ. 12 వేలు మాత్రమే ఇస్తాం అంటూ రైతులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మచ్చర్ల సాగర్, రమణారావు, అంజయ్య, కొత్తూర్ భరత్, దడిగె ప్రవీణ్, పిప్పెర శ్రీనివాస్, గురడి సురేందర్, అర్జున్, గందం సాయిలు, రాజేందర్, సాగర్, నరేశ్, జావిద్, కుమ్మరి సాగర్, మహేశ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

వర్నిలో..

వర్ని(చందూర్): అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తోందని చందూర్ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు మాధవరెడ్డి ఆరోపించారు. బుధవారం చందూరు మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



పెర్కిట్: ఆలూర్ మండలం మిర్దాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్ శిరీష రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం కుంట శ్రీనివాస్ రెడ్డి బుధవారం తెలిపారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో శిరీష అద్భుత ప్రతిభతో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వరంగల్ జిల్లా గీసుగొండలో ఈ నెల 9 నుంచి 11 వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థిని పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థిని శిరీషను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పీడీ సుజాత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాయన్న పాల్గొన్నారు.

గీతా కాన్వెంట్ పాఠశాల విద్యార్థి..



నందిపేట్: నందిపేట మండలం తల్వేద గ్రామానికి చెందిన గీతా కాన్వెంట్ పాఠశాలకు చెందిన మందాజీ నిహారిక రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగాసాగర్ తెలిపారు. వరంగల్‌లో నిర్వహించే పోటీల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు. నిహారికను కరస్పాండెంట్ గంగాసాగర్‌తో పాటు డైరెక్టర్ కానూరి శోభ, హెచ్‌ఎం చెలిమెల గంగాభూషణ్, ఉపాధ్యాయులు అభినందించారు.

గుత్ప పాఠశాల విద్యార్థి..




మాక్లూర్: మండలంలోని గుత్ప ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎం ఐశ్వర్య రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికై పోటీల్లో పాల్గొనేందుకు బుధవారం తరలి వెళ్లినట్లు పీడీ కవిత తెలిపారు. అనంతరం ప్రత్యేక సమావేశం నిర్వహించి ఐశ్వర్యను అభినందించారు. పీడీ కవిత, హెచ్‌ఎం దృపథికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీఆర్డీవోను కలిసిన అకౌంటెంట్, ఆపరేటర్లు



డొంకేశ్వర్: మండల సమాఖ్య అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల జిల్లా సంఘం ఆధ్వర్యంలో బుధవారం గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సాయాగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల సమాఖ్య ఆఫీసులో పని చేస్తున్న తమకు హెచ్‌ఆర్ వచ్చేలా చూడాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. నాగరాజు, శ్రీకాంత్, లక్ష్మి, రవి, ప్రవీణ, నవీన్ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	క్రావెన్ ది హంటల్ (తెలుగు)-12.10, 6.35, 9.30; బేబీజాన్(హిందీ) - 3.05
స్క్రీన్-2	మార్కో (తెలుగు) - 10.00, 1.05, 7.05, 10.10; మ్యాక్స్ (తెలుగు) - 4.10
స్క్రీన్-3	పుష్ప-2 (తెలుగు) - 12.00; ముఫాసా (తెలుగు) - 4.25, 7.15, 10.05
స్క్రీన్-4	ముఫాసా (తెలుగు) - 10.45; పుష్ప2 - 1.35, 6.00, 10.25

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఫిషియన్)

స్క్రీన్-1	మాక్స్ (తెలుగు)-10.20 10.40 సై (తెలుగు) - 12.55; మార్కో (తెలుగు) - 4.05; పుష్ప-2 (తెలుగు)-6.55
స్క్రీన్-2	ముఫాసా(తెలుగు)3డీ-10.35; మాక్స్ (తెలుగు) - 1.05; పుష్ప-2 (తెలుగు) - 3.45; మార్కో -7.40, 10.35
స్క్రీన్-3	పుష్ప-2(తెలుగు)-1.05 9.50 ముఫాసా 3డీ- 5.00, 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2 (తెలుగు) - 10.20, 2.45; మార్కో (తెలుగు) - 7.10; ముఫాసా (3డీ ఇంగ్లీష్) - 10.15
స్క్రీన్-2	ముఫాసా (3డీ తెలుగు) -11.00, 1.50, 4.40, 7.30; పుష్ప-2 (హిందీ) - 10.20
స్క్రీన్-3	మార్కో (తెలుగు) - 11.05; పుష్ప-2 (హిందీ) - 2.10; పుష్ప-2 (తెలుగు) - 6.15; బేబీజాన్ (హిందీ) - 10.40
స్క్రీన్-4	క్రావెన్ ది హంటల్(తెలుగు) - 11.00, 7.55; క్రావెన్ ది హంటల్ (ఇంగ్లీష్) - 5.00; మార్కో(తెలుగు) - 1.55, 10.50
లలితామహల్	యుఐ (తెలుగు) - 11.15, 2.15; విడుదల2 (తెలుగు) - 6.15,9.15
దేవి	మార్కో-11.00 2.15 6.10 10.10
నటరాజ్	మ్యాక్స్ (తెలుగు) - 2.00, 9.00; క్రావెన్ ది హంటల్(తెలుగు)- 11.00, 6.00
విజయ్	పుష్ప-2 (తెలుగు) - 10.30, 2.15, 6.10, 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,600	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	73,445		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

సంక్షిప్తం

భవిత కేంద్రం పరిశీలన

బోధన్: పట్టణ కేంద్రంలోని భవిత కేంద్రాన్ని బుధవారం స్థానిక పారా లీగల్ వలంటీర్లు పద్మాసింగ్, రమణ, న్యాయవాది కళ్యాణి పరిశీలించారు. కేంద్రంలోని మానసిక, శారీరక దివ్యాంగ పిల్లల సంరక్షణ, శిక్షణ అంశాల పరిశీలనకు వెళ్లినట్లు వారు తెలిపారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు అదనంగా సహాయం అందించే విషయాన్ని కేంద్ర నిర్వాహకులతో చర్చించినట్లు పేర్కొన్నారు.

ఎమ్మార్పీఎస్ విస్తృత స్థాయి సమావేశం

బాల్కొండ: మండల కేంద్రలో ఎమ్మార్పీఎస్ విస్తత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణకు ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే వెయ్యి గొంతుకలు.. లక్ష డప్పులు అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ అన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దాసరి సురేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఇంజం వెంకట స్వామి, ఉంగరా రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

వేల్పూర్: జాన్కంపేట్‌లో గాదెపల్లి రాజన్నకు మంజూరైన రూ. 33 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక బీఆర్ఎస్ నాయకులు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సొడ రమేశ్, గాదెపల్లి సత్యానందం, సొడ చందన్, కె శ్రీనివాస్‌రెడ్డి, తలారి శేఖర్, బొమ్మకంటి శోభన్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మాక్లూర్: ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. బి అశోక్‌రావు, కోకా హైమద్, రమణరావు, చింత మల్లారెడ్డి, శ్యామ్‌రావు, రఘు, తిరుమల్ నర్సాగౌడ్, తాజొద్దీన్, వేణు, కె రాజు, దర్గల సాయిలు పాల్గొన్నారు.

నీటిని ఆదా చేసుకోవాలి

మాక్లూర్: వరి పంటల సాగులో నీటిని ఆదా చేస్తూ పంటలు పండించుకునే పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని రెడ్డీస్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధి జి రాహుల్ అన్నారు. బుధవారం మండలంలోని డీకంపల్లి గ్రామంలో వరి సాగులో తడి-పొడి విధానం పద్ధతి ద్వారా పంటలు ఎలా సాగు చేసుకోవాలో రైతులకు చూయించారు. కార్యక్రమంలో కె దినేశ్, సీహెచ్ రాజేశ్, కాలగడ్డ వినోద్, రవి, సంతోష్, గంగారెడ్డి, రాజు, గంగాధర్ పాల్గొన్నారు.

అలరించిన చిత్రకళ ప్రదర్శన

బోధన్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన చిత్రకళా ప్రదర్శనను సబ్‌కలెక్టర్ వికాస్ మహతో బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బాలగంగాధర్, బాల చంద్రం, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దీపోత్సవం

డొంకేశ్వర్: ధనుర్మాస వ్రత ఉత్సవాల్లో భాగంగా బుధవారం డొంకేశ్వర్ మండల కేంద్రంలోని రామాలయంలో దీపోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి పాండురంగాచారి అష్టోత్తర శతమాన పూజ నిర్వహించారు. పల్లకిసేవ, తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

108 అంబులెన్స్‌పై అవగాహన

ఎడపల్లి: మండలంలోని జానకంపేటలో ఉన్న ఎన్‌సీసీ వార్షిక శిక్షణా శిబిరంలో ఎన్‌సీసీ క్యాడెట్లకు 108 అంబులెన్స్ అందిస్తున్న సేవల గురించి నిజామాబాద్ 108 ప్రోగ్రాం మేనేజర్ సలీం బుధవారం అవగాహన కల్పించారు. సిబ్బంది లక్ష్మణ్, బానేశ్, జావీద్, తుకారాం, సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని కేజీబీవీలో పనిచేసేందుకు హెడ్ కుక్, నైట్ వాచ్‌మన్(మహిళ), అసిస్టెంట్ కుక్ కోసం దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారిణి వినోద బుధవారం పేర్కొన్నారు. హెడ్ కుక్ కోసం పదో తరగతి, అసిస్టెంట్ కుక్ కోసం ఏడో తరగతి చదివిన వారు అర్హులన్నారు. అర్హులు ఈ నెల 9 నుంచి 11 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

రంగనాథుని వద్ద మెట్ల నిర్మాణ పనులు

బాల్కొండ: జలాల్‌పూర్ శివారులోని రంగనాథుని ఆలయం వద్ద మెట్ల నిర్మాణ పనులను బుధవారం చేపట్టారు. గ్రామస్తులు, భక్తులు స్వచ్ఛందంగా మెట్ల నిర్మాణ పనుల్లో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైతులు తరలిరావాలి

ఆర్మూర్: రైతుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట గురువారం నిర్వహించే నిరసన దీక్షకు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆర్మూర్ సబ్ డివిజన్ కార్యదర్శి బి కిషన్, ఏరియా కార్యదర్శి మాచర్ల రాజన్న పిలుపునిచ్చారు. ఆర్మూర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో ఆకుల గంగన్న, అమినాపూర్ రమేశ్, తలారి గంగాధర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

నందిపేట్: ఓటు హక్కు మనందరి హక్కు అని విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం నందిపేట మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నృత్య ప్రదర్శన చేసి నాటికల రూపంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ప్రిన్సిపాల్ రాజేశ్వర్, బండి రామాగౌడ్, మాధురి, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల అందజేత

బోధన్: స్వచ్ఛంద సంస్థ వర్క్స్ ఆధ్వర్యంలో ఇటీవల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పలు అంశాలపై సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించారు. బుధవారం పట్టణ కేంద్రంలోని శక్కర్‌నగర్ మధుమలాంఛ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాలూర జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు సంస్థ ప్రతినిధులు బహుమతులు అందించారు.